BHARATH SAMACHAR DIGITAL

7, మార్చి 2026, శనివారం భారత్ సమాచార్

కాలుష్యంపై నిర్లక్ష్యం వద్దు: ఎంపీ రఘునందన్ ఆగ్రహం



భారత్ సమాచార్.నెట్, మెదక్: మెదక్‌లో నిర్వహించిన జిల్లా సమీక్షా సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు కాలుష్య నియంత్రణపై అధికారుల తీరును తప్పుబట్టారు. ముఖ్యంగా సంగారెడ్డి ప్రాంతంలోని కంకర మిషన్ల (Crushers) నుండి విపరీతంగా దుమ్ము వెలువడుతున్నా, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

దీనివల్ల స్థానిక ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని, పర్యావరణం కలుషితమవుతోందని మండిపడ్డారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంగారెడ్డి కలెక్టర్ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పర్యావరణ పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.

© 2026 Bharath Samachar